RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 33 | శనివారం 9.5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు :8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నయ్..

### ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
రాష్ట్రంలో నేటికీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతోనే గ్రామ పంచాయతీలు మనుగడ సాగిస్తున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన బీజేపీ బహిరంగ సభ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి ఏం తెస్తున్నారని కొందరు మాట్లాడుతున్నారని.. నేడు కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయనేది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర మద్దతే లేకపోతే రాష్ట్రానికి నిధులు ఎలా వస్తాయని నిలదీశారు. కేసీఆర్ అరాచక పాలనకు ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారని, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని చిత్తుగా ఓడించి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, ఆ మార్పు బెంగాల్ ఫలితాల తరహాలోనే ఉంటుందని అన్నారు.

## అమెరికాలో సత్తా చాటిన పాలమూరు యువకుడు

తెలంగాణలోని పాలమూరు యువకుడు అమెరికాలో సత్తా చాటి కళ్ళు చెదిరే ప్యాకేజీతో ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాలకు చెందిన అభిలాష్‌రెడ్డి కాలిఫోర్నియాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థ 'సిస్కో' నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో తన ప్రతిభను చాటి ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. అభిలాష్ తండ్రి యుగేందర్‌రెడ్డి ప్రభుత్వ టీచర్ కాగా, తల్లి శోభారాణి డీఆర్‌డీవో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ.. తమ కుమారుడి ఉన్నత చదువుల కోసం మహబూబ్‌నగర్‌లో స్థిరపడ్డారు. అభిలాష్‌రెడ్డి చదువులో మొదటి నుంచి చురుకుగా ఉండేవాడు. అతడి తెలివితేటలను గుర్తించిన హైదరాబాద్‌లోని నారాయణ విద్యాసంస్థలు స్కూల్, ఇంటర్ విద్యను ఉచితంగా అందించాయి. 2016లో పదో తరగతిలో 600 మార్కులకు 595 మార్కులు, 2018లో ఇంటర్‌లో 1000కి 963 మార్కులు సాధించి తన సత్తా చాటారు. అదే ఏడాది జేఈఈ (జీజుజు) మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఐఐటీ గౌహతిలో డేటాసైన్స్ విభాగంలో సీటు సంపాదించారు. 2022లో బీటెక్ పూర్తి చేసిన అనంతరం, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఎంఎస్ పూర్తి చేశారు. 2026 మార్చిలో తన చదువు ముగిసిన వెంటనే ఈ మెగా ఆఫర్‌ను దక్కించుకున్నారు. భారీ ప్యాకేజీ సాధించడం స్థానిక విద్యార్థులకు గొప్ప స్ఫూర్తినిస్తోంది.




## విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్

### టీవీకేకు మద్దతు పలుకుతున్నట్లు సీపీఐ,సీపీఎం,వీసీకే

**చెన్నై: (తెలంగాణ వాణి)**
టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. టీవీకేకు మద్దతు పలుకుతున్నట్లు సీపీఐ, సీపీఎం, వీసీకే తెలిపాయి. దీంతో విజయ్ తమిళనాడు నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాయి. టీవీకే-107, వీసీకే,-2 సీపీఐ-2,సీపీఎం-2,కాంగ్రెస్-5 మద్దతుతో విజయ్ బలం 118కి చేరింది. మెజార్టీ సభ్యుల జాబితాతో తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో ఈవాళ సాయంత్రం భేటీ కానున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే టీవీకే అధినేత విజయ్ గవర్నర్ రాజేంద్రతో రెండు సార్లు భేటీ అయ్యారు. ఈ భేటీలో విజయ్‌కు సంఖ్యాబలం తక్కువగా ఉందనే కారణం చూపుతూ ప్రభుత్వ ఏర్పాటులో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యేలతో చర్చించిన విజయ్ .. అనంతరం టీవీకే బృందం వీసీకేతో మద్దతు కోరింది. మద్దతుపై రేపు నిర్ణయం చెప్తామని వీసీకే తెలిపింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రంగంలోకి దిగారు. టీవీకేకు మద్దతు కూడగట్టేందుకు కసరత్తు చేశారు. సీపీఐ, సీపీఎం, వీసీకేతో ఖర్గే సంప్రదింపులు జరిపారు. చర్చలు సఫలమయ్యాయి. వామపక్షాలు, వీసీకేలు విజయ్‌కు మద్దతు పలకాయి. దీంతో విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

## నేపాలీ పనిమనుషులతో జర జాగ్రత్త : సీపీ సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
హైదరాబాద్ నగరంలోని అత్యంత లగ్జరీ అండ్ సెక్యూరిటీ ఎక్కువగా ఉండే ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో దారుణం చోటుచేసుకుంది. విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, పోలీసులు దీనిని హత్యగా నిర్ధారించారు. ఇంట్లో పనిచేస్తున్న నేపాలీ పనిమనిషే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. నిందితులు అత్యంత క్రూరంగా ఈ హత్యకు పాల్పడ్డారు. బాధితురాలి నోట్లో గుడ్డలు కుక్కి, ఆమె గట్టిగా కేకలు వేయకుండా అడ్డుకుని, ఊపిరాడకుండా చేసి ప్రాణాలు తీశారని సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, కేవలం దోపిడీ కోసమే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోందని, హత్య అనంతరం నిందితులు పరారయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా నేపాలీ పనిమనుషులను ఇంట్లో పెట్టుకునే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. నేపాలీ గ్యాంగ్‌లు తరచుగా ఇలాంటి నేరాలకు పాల్పడుతుంటాయని, వారు ఇంట్లో నమ్మకంగా ఉంటూనే యజమానుల కదలికలపై నిఘా పెడతారని సీపీ తెలిపారు. సరైన అవకాశం దొరికినప్పుడు దొంగతనం లేదా హత్యలకు వెనుకాడరని హెచ్చరించారు. ఇంట్లో పనిమనుషులు ఏం చేస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? అనే విషయాలపై యజమానులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నేపాలీ లేదా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పనిమనుషులను విధుల్లోకి తీసుకునే ముందు వారి ఆధార్ కార్డ్, ఫోటోలు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేసి 'పోలీస్ వెరిఫికేషన్' చేయించుకోవాలని ఆయన కోరారు. కాగా.. రిటైర్డ్ ఉన్నతాధికారి ఇంట్లోనే ఇలాంటి ఘటన జరగడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

## తుమ్మిడిహెట్టి ప్రాణహిత బ్యారేజ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రులు



**కౌటాల: (తెలంగాణ వాణి)**
మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద ప్రతిపాదిత ప్రాణహిత బ్యారేజ్ నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎత్తు, కాల్వల సామర్థ్యం తదితర అంశాలపై ఇరిగేషన్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తుమ్మిడిహెట్టి పుష్కర ఘాట్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్కు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లేఖ రాశారని తెలిపారు. వచ్చే వారం మహారాష్ట్ర ముఖ్యమంత్రితో భేటీ అయి బ్యారేజ్ ఎత్తుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహారాష్ట్రలో ముంపుకు గురయ్యే ప్రాంతాలకు తగిన నష్టపరిహారం అందించి అక్కడి రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మళ్లించి తెలంగాణకు అన్యాయం చేసిందని మంత్రులు ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణం అవసరమని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మహారాష్ట్ర అనుమతితోనే పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 152 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మిస్తే మహా రాష్ట్రలో కేవలం 5 వేల ఎకరాలు మాత్రమే ముంపుకు గురయ్యే అవకాశముందని, రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రాజెక్టును మేడిగడ్డ వైపు మళ్లించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి. వినోద్, కలెక్టర్ హరిత, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు కలెక్టర్ డేవిడ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సీఎం రేవంత్

### వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో రూ.110 కోట్లతో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
తెలంగాణ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం.. నియోజకవర్గ ప్రజల కలలను సాకారం చేస్తానని చెప్పారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానన్న రేవంత్.. ఈ ప్రాంతానికి 'పేదల తిరుపతి'గా పేరుందని, మూడు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే ఈ ఆలయాన్ని దేశస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. సుందరవర్ణాచార్యుల గారి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా ఆలయ అభివృద్ధి ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గత పాలకులు కొడంగల్‌ను ఏమాత్రం పట్టించుకోలేదని.. కనీసం రోడ్లు, మంచినీళ్లు, స్కూళ్లు కూడా లేని పరిస్థితి నుంచి నేడు కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతోందని గుర్తు చేశారు. ఒకప్పుడు చదువుల కోసం పక్క ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఇతర ప్రాంతాల వారు కొడంగల్‌కు వచ్చి చదువుకునే స్థాయికి అభివృద్ధి చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేసేలా కృష్ణా జలాలు కొడంగల్ భూములను ముద్దాడతాయని సీఎం భరోసా ఇచ్చారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. నిధుల కొరత అస్సలే లేదని ప్రకటించారు. వికారాబాద్-కృష్ణా రైల్వే పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని కీలక ప్రకటన చేశారు. రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాను.. పేదల సంక్షేమమే నా లక్ష్యం అంటూ రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరినీ కోరుతూ.. రాబోయే రోజుల్లో నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తానని మాట ఇచ్చారు.

## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా మళ్లీ రంగస్వామి: ఐదోసారి సీఎంగా రికార్డు



**చెన్నై: (తెలంగాణ వాణి)**
కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగ స్వామి తిరిగి ఎన్నికయ్యారు. ఇటీవలే ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ ఆయనను తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన ఐదవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. మొత్తం 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 16. అయితే ఏప్రిల్ 9న జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏకంగా 18 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. ఏఐఎన్ఆర్సీ పోటీ చేసిన 16 స్థానాల్లో 12 చోట్ల ఘన విజయం సాధించి అతిపెద్ద పార్టీగా నిలిచింది. బీజేపీ: 10 స్థానాల్లో పోటీ చేసి 4 స్థానాలను గెలుచుకుంది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా కూటమికి మద్దతు తెలుపుతున్నారు.

## మూసీ ప్రాజెక్టు.. తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. డీపీఆర్ వివరాలను మంత్రులకు అధికారులు అందజేశారు. తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయని ఉపసంఘానికి తెలిపారు. తొలిదశలో రూ.7,055 కోట్లతో మూసీ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్



**హైదరాబాద్ (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా.. పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముంబయిలో గురువారం నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై మంత్రి ప్రసంగించారు. "2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టాం. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా.. వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'ను సిద్ధం చేస్తున్నాం. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి" అని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాస్కామ్ ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ పాల్గొన్నారు.

# అదనపు విద్యుత్.. అరకొర ధర



ముంబై, : భారతదేశం 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అయితే, ఈ పచ్చని కల వెనుక విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. నిబంధనల ప్రకారం సోలార్ విద్యుత్‌ను తప్పనిసరిగా కొనాల్సిన డిస్కంలు, తీరా వాడుక సమయంలో డిమాండ్ లేకపోవడంతో ఆ విద్యుత్‌ను ఎక్స్ఛేంజీల్లో కారుచౌకగా అమ్ముకోవాల్సి వస్తోంది. సాధారణంగా యూనిట్ రూ. 2 నుంచి రూ. 3.50 వెచ్చించి కొనుగోలు చేస్తుంటే, మార్కెట్లో కేవలం 50 పైసలకే విక్రయించాల్సిన దుస్థితి నెలకొంది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఎక్స్ఛేంజ్ అయిన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం.. గరిష్టంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే మధ్యాహ్నం వేళల్లో యూనిట్ ధర ఒక్కోసారి రూ. 0.50 పైసలకు పడిపోతోంది. డిస్కంలు దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా ఈ విద్యుత్‌ను రూ. 3 పైనే వెచ్చించి సేకరిస్తాయి. ఒకవేళ ఎక్స్ఛేంజీలో అమ్మకపోతే ఆ విద్యుత్ వృథా అవుతుంది, కాబట్టి "ఏమీ రాకపోవడం కంటే.. రూపాయి వచ్చినా చాలు" అనే ధోరణితో డిస్కంలు ఈ నష్టదాయక వ్యాపారాన్ని సాగిస్తున్నాయి. ఈ సంక్షోభం వెనుక ప్రధానంగా 'పునరుత్పాదక కొనుగోలు బాధ్యత' అనే నిబంధన ఉంది. దీని ప్రకారం ప్రతి డిస్కం తాము పంపిణీ చేసే విద్యుత్‌లో కొంత శాతాన్ని తప్పనిసరిగా సౌర లేదా పవన విద్యుత్ రూపంలోనే సేకరించాలి. రాబోయే ఐదేళ్లలో ఈ లక్ష్యం 43 శాతానికి పెరగనుంది. దీనివల్ల అవసరం లేకున్నా డిస్కంలు విద్యుత్‌ను కొనాల్సి వస్తోంది."దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెరుగుతోంది కానీ, దాన్ని నిల్వ చేసే బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు ఇంకా అందుబాటులోకి రాలేదు. అందుకే మధ్యాహ్నం వేళల్లో ఉత్పత్తి అయ్యే భారీ విద్యుత్‌ను ఏం చేయాలో పాలుపోక ఎక్స్ఛేంజీల్లో విక్రయిస్తున్నారు" అని ఇండియన్ గ్యాస్ ఎక్స్ఛేంజ్ ( ఎండీ రాజేష్ మెడిరట్టా విశ్లేషించారు. భారతదేశంలో ప్రస్తుతం గ్రిడ్ స్థిరత్వం కోసం బ్యాటరీ స్టోరేజ్‌తో కూడిన విద్యుత్ ధర యూనిట్‌కు సగటున రూ. 5 వరకు ఉంది. ఇది డిస్కంలకు భారంగా మారుతోంది. మరోవైపు గత ఏడాది మే నెలలో భారీ వర్షాల కారణంగా డిమాండ్ తగ్గి, విద్యుత్ ధర ఎక్స్ఛేంజీల్లో సున్నాకు పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా డిస్కంలు సుమారు రూ. 6 లక్షల కోట్ల రుణ భారంతో సతమతమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ డిస్కంల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను అందుకోవాలనే తొందరలో డిమాండ్‌ను సరిగ్గా అంచనా వేయకుండా చేస్తున్న కొనుగోళ్లు ఈ అప్పులను మరింత పెంచుతున్నాయి. కేవలం సోలార్ ప్యానెల్స్ పెంచుకుంటూ పోతే సరిపోదు. వ్యవసాయ రంగానికి ఇచ్చే విద్యుత్ సరఫరాను పగటిపూటకి మార్చడం, థర్మల్ ప్లాంట్లను అవసరానికి తగ్గట్టుగా నియంత్రించడం వంటి నిర్మాణాత్మక మార్పులు చేయాలి" అని హెక్సా క్లైమేట్ సొల్యూషన్స్ చైర్మన్ సంజీవ్ అగర్వాల్ సూచించారు. విద్యుత్ రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 'టైమ్ ఆఫ్ ది డే'టారిఫ్ విధానం దీనికి సరైన పరిష్కారం. అంటే సౌర విద్యుత్ సమృద్ధిగా దొరికే పగటి వేళల్లో తక్కువ ధరకే వినియోగదారులకు విద్యుత్ అందించి, డిమాండ్ ఎక్కువగా ఉండే సాయంత్రం వేళల్లో రేట్లు పెంచడం. దీనివల్ల డిమాండ్ మేనేజ్మెంట్ సులువవుతుంది. అలాగే, రాష్ట్రాల అవసరాలను బట్టి నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలని మాజీ విద్యుత్ శాఖ కార్యదర్శి అలోక్ కుమార్ అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో భారీగా నిరుద్యోగం

హైదరాబాద్, : ఇటీవల విడుదలైన గణాంకాల ప్రకారం తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఆందోళనకరంగా మారింది. ప్రముఖ ఫైనాన్షియల్ సంస్థ బజాజ్ బ్రోకింగ్, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 'ఇండియన్ ఎకనామిక్ సర్వే 2025-26' ఆధారంగా ఒక నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం ప్రస్తుతం తెలంగాణలో నిరుద్యోగిత రేటు 8.9 శాతానికి చేరుకొని దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.దేశ సగటు నిరుద్యోగిత రేటు 5.2 శాతంగా ఉండగా, తెలంగాణలో అది అంతకంటే 3.7 శాతం ఎక్కువగా ఉంది. ఏపీ (8.2%), కర్ణాటక (8.0%) వంటి పొరుగు రాష్ట్రాల కంటే కూడా తెలంగాణలో నిరుద్యోగం అధికంగా నమోదైంది. 2022లో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ నిరుద్యోగిత రేటు కేవలం 0.7 శాతంగా ఉండేదని, అప్పట్లో ఉపాధి కల్పనలో రాష్ట్రం దక్షిణ భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని నివేదిక గుర్తు చేస్తోందిగత ప్రభుత్వ హయాంలో నెలకు సగటున 2,037 ఉద్యోగ నియామకాలు జరగగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గత రెండున్నరేళ్లలో ఆ వేగం తగ్గి నెలకు సగటున 566 నియామకాలకు పరిమితమైందని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ప్రైవేట్ రంగంలోనూ ఆశించిన స్థాయిలో కొత్త అవకాశాలు రాకపోవడం, ఉన్న ఉద్యోగాల్లో కోతలు నిరుద్యోగులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం , జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం కారణంగానే రాష్ట్రంలో ఈ పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఏపీ పదో తరగతి ఫలితాల్లో టాపర్



## 600 మార్కులకు 599 వచ్చాయి
## విశాఖకు చెందిన జ్ఞానేశ్వరి టాప్

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 85.25 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా.. గతేడాది 81.14 తో పోలిస్తే ఈసారి 4.15 శాతం ఉత్తీర్ణత మెరుగుపడింది. ఈసారి కూడా ఫలితాల్లో అమ్మాయిలు అదరగొట్టారు. మొత్తం 87.90 శాతం మంది బాలికలు ఉత్తీర్ణులుకాగా.. 82.68శాతం మంది బాలురు పాసయ్యారు. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిలు 5.22 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. అంతేకాదు టెన్త్‌లో ఉత్తీర్ణులైన వారిలో అత్యధికంగా 83.69% మంది ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో విద్యార్థులు అదరగొట్టారు. విశాఖపట్నానికి చెందిన కె జ్ఞానేశ్వరి అత్యధికంగా 600 మార్కులకు గాను 599 మార్కులు కైవసం చేసుకున్నారు. ఆమె ఎన్ఏడీలోని శ్రీచైతన్య స్కూల్‌లో చదివారు. కె జ్ఞానేశ్వరి తండ్రి కె శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా.. తల్లి భారతి విశాఖ నేవల్ డాక్‌యార్డు ఉద్యోగినిగా ఉన్నారు. జ్ఞానేశ్వరి పదోతరగతి పరీక్షలకు ముందు టైఫాయిడ్ వచ్చింది. ఆ సమయంలో విద్యార్థిని భయపడ్డారు.. కానీ ఆమె కోలుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సంపాదించారు. మొత్తం 600 మార్కులకు 599 రాగా.. ఒక్క ఆంగ్లంలో ఒక్క మార్కు తగ్గింది.. అదికూడా వచ్చి ఉంటే 600కు 600 సాధించి ఉండేదని చెప్పారు. జ్ఞానేశ్వరి ఇంటర్ బైపీసీలో చేరాలని.. భవిష్యత్తులో డాక్టర్ కావాలనే లక్ష్యం ఉందని తెలిపారు. గతేడాది కాకినాడకు చెందిన విద్యార్థిని నేహాంజని 600కు మార్కులకు 600 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మాత్రం 600కు 599 మార్కులు వచ్చాయి. ఈసారి ఒక్క మార్కు తగ్గింది. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 16 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. మొత్తం 2161 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది.

పార్వతీపురం మన్యం జిల్లా 96.07శాతం ఉత్తీర్ణతతో టాప్‌లో నిలిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా 57.12 శాతంతో చివరి స్థానంలో ఉంది. రాష్ట్రంలో విశాఖకు చెందిన కె జ్ఞానేశ్వరి 600కు 599 మారకులు సంపాదించగా.. 47 మంది విద్యార్థులకు 598 మార్కులు వచ్చాయి. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 96.04శాతం ఉత్తీర్ణత నమోదైంది. మరోవైపు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలుమే 25 నుంచి జూన్ 4 వరకు నిర్వహించనున్నారు. మే 1 నుంచి 9 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలి..

రీ కౌంటింగ్, రీవెరిఫికేషన్ మే 1 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు రీకౌంటింగ్ కోసం సబ్జెక్టుకు రూ.500, రీవెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు పదో తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు టీచర్ల ద్వారా ఫోన్ కాల్స్ చేయిస్తున్నారు. భరోసానిచ్చేందుకు, తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఈనిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులపై ఎక్కువ దృష్టి పెడతామన్నారు. పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలు సేకరించి వా రికోసం స్కూల్స్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని తెలిపారు.

# కరీంనగర్ లో కయ్యాల కాంగ్రెస్



కరీంనగర్, : కాంగ్రెస్ అంటేనే కయ్యాల పార్టీ. తెలుగు రాష్ట్రాల్లో అయితే మరీ ఎక్కువ. ఒక నేత ఎదుగుదలను మరో నేత ఓర్వలేడు. ఒకరి ఆధిపత్యాన్ని మరొకరు సహించరు. ఎవరికి వారు గ్రూపులుగా ఉంటారు. అవసరమైతే అధిష్టానాన్ని కూడా బూతులు తిడతారు. తర్వాత కలిసే ఉంటారు. ఏమన్నా అంటే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అని పెద్దపెద్ద మాటలు చెబుతారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీలో కొన్నాళ్లు కయ్యాలు కనిపించలేదు. కానీ ఆరు నెలలుగా లుకలుకలు బయటపడుతున్నాయి. తాజాగా కరీనంగర్‌లో బిభేదాలు రచ్చకెక్కాయి. కరీంనగర్ కాంగ్రెస్‌లో ఇన్‌చార్జి నియామకం వివాదం పార్టీ ఐక్యతను దెబ్బతీసింది. స్థానిక నేతల అసంతృప్తి, అధిష్ఠాన నిర్ణయాలపై బహిరంగ తిరస్కారం శ్రేణుల్లో గందరగోళాన్ని మురికి చేస్తోంది.వెలిచాల్ రాజేందర్ రావును కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం పలువురు స్థానిక నాయకుల అభ్యంతరానికి దారితీసింది. సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు తమ పేర్లతో వినతిపత్రాలు సమర్పించారని, తమ సమ్మతి లేకుండానే జరిగిందని మండిపడ్డారు. సన్నాహక సమావేశాల్లోనే విభేదాలు బహిర్గతమై, గొడవల వరకు వెళ్లింది.మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్‌లాంటి మునుపటి నాయకులు పార్టీ నాయకత్వంపై ఫైర్ అవుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల్ రాజేందర్ రావును లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో సహకారం లేకపోవడం, టికెట్ కేటాయింపుల్లో భేదం వంటి ఆరోపణలు ఉన్నాయి. డీసీసీ కార్యాలయంలో రహస్య సమావేశాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.కరీంనగర్ కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట జరుగుతోంది. గత మున్సిపల్ మున్సిపల్ ఎన్నికల్లో 66 డివిజన్లలో కేవలం 14 సీట్లకే పరిమితమైంది. ఇన్‌చార్జి లేకపోవడం, జిల్లా అధ్యక్ష పదవి ఆలస్యం ఈ సమస్యలకు ఆధారం. మంత్రివర్గ విస్తరణలో కూడా స్థానికులకు ప్రాధాన్యత లేకపోవడంపై నిరాశ వ్యక్తమవుతున్నారు. ఈ వివాదం పీసీసీ స్థాయికి చేరి, సస్పెన్షన్ డిమాండ్లు ఉయరుతున్నాయి. ఎన్నికల విషయాల్లో పార్టీ బలం తగ్గుతున్న ఈ ప్రాంతంలో ఇది మరింత దెబ్బ తీస్తుంది.అధిష్టానం త్వరగా స్థానిక నేతలతో సమావేశాలు నిర్వహించి, పునర్నియామకాలు చేయాలి. పారదర్శకత, స్థానిక ప్రాతినిధ్యం పెంచితే శ్రేణులు ఏకతాటిపై నడవవచ్చు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో మూడో స్థానానికి మాత్రమే పరిమితమవుతుంది.

# పాత బస్సులకు కొత్త రంగులు...




విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర విద్యుత్ వాహన పాలసీ కింద ఆర్టీసీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో డీజిల్ ఖర్చు తగ్గించి కాలుష్యాన్ని నివారించేందుకు విద్యుత్ బస్సుల్ని తీసుకొస్తోంది. కేంద్రంనుంచి 1050 బస్సులు కేటాయించగా.. మరో 1450 బస్సుల్ని తీసుకురావాలని నిర్ణయించింది. అంతేకాదు కాలం చెల్లిన పాతబస్సుల్ని రీమోడల్ చేసి విద్యుత్ బస్సులుగా మార్చేస్తోంది. పాత డీజిల్ బస్సును విద్యుత్ బస్సుగా మార్చేశారు. ఈ మేరకు ట్రయల్ రన్ నిర్వహించారు.ఆర్టీసీలో పాత బస్సులు కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగి ఉంటాయి.. ఈ కాలం చెల్లిన బస్సును ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ కింద రెట్రోఫిట్‌మెంట్ చేసి, విద్యుత్‌తో నడిచే ఏసీ బస్సుగా మార్చేశారు. పాత సూపర్ లగ్జరీ బస్సును కళ్యాణీ ట్రాన్స్ సంస్థ (భారత్ ఫోర్జ్) ప్రయోగాత్మకంగా విద్యుత్ ఏసీ బస్సు (ఇంద్ర సర్వీస్)గా మార్చేసింది. ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సును విజయవాడ ఆర్టీసీ హౌస్‌కు తీసుకురాగా అధికారులు పరిశీలించారు. ఈ బస్సును కొంతకాలం ట్రయల్ రన్ కోసం ఏదైనా రూట్‌లో నడపాలని నిర్ణయించారు. ఈ బస్సుకు ఎంతసేపు ఛార్జింగ్ చేస్తే ఎన్ని కిలోమీటర్లు మైలేజ్ వస్తుందో పరిశీలించనున్నారు. పాత బస్సుల్ని ఇదే తరహాలో రెట్రోఫిట్‌మెంట్ చేస్తే ఎంత ఖర్చవుతుంది?.. కొత్త విద్యుత్ ఏసీ బస్సులు తీసుకోవడం కంటే.. ఇలా పాత వాటిని మార్పు చేస్తే ఎంత ఖర్చువుతుంది? వంటి అంశాలను పరిశీలించనున్నారు. ఇప్పటికే చిత్తూరు ఆర్టీసీ డిపోలో డీజిల్ బస్సును సీఎన్జీ బస్సుగా మార్చేశారు.. ఇప్పటికే ఈ బస్సు ట్రయల్ రన్ కూడా పూర్తి చేశారు. ఇప్పుడు పాత బస్సుల్ని విద్యుత్ బస్సులుగా మార్చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి ఎలాంటి డీజిల్ కొరత లేదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 11 వేల బస్సులకు రోజుకు 7.5 లక్షల లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.. అయితే ప్రస్తుతం అన్ని బస్సు సర్వీసులు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుస్తున్నాయని చెప్పారు. ఆర్టీసీ బస్సులకు సంబంధించిన డీజిల్ విషయంలో ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని అధికారులు తెలిపారు

# తీరనున్న కనిగిరి ప్రాంత వాసుల కల

ఒంగోలు, : పశ్చిమ ప్రకాశం, మార్కాపురం జిల్లావాసులు.. ముఖ్యంగా కనిగిరి ప్రాంత ప్రజల కలనెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైలు సౌకర్యం త్వరలోనే అందుబాటులోకి రానుంది. గుంటూరు నుంచి కనిగిరి వరకు ప్యాసింజర్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులకు ప్రతిపాదనలు పంపారు. వారంలో ఆరు రోజుల పాటూ రైలును నడిపేలా ప్రతిపాదించారు. రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం సహకారంతో రైల్వే ప్రాజెక్టుల పనులు వేగవంతం అవుతున్నాయి. పాత ప్రాజెక్టులతో పాటుగా కొత్త ప్రాజెక్టులు కూడా ఒక్కొక్కటిగా పట్టాలెక్కుతున్నాయి. రాష్ట్రంలో కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగవంతం చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా, ప్రస్తుతం మార్కాపురం జిల్లా కనిగిరి వరకు పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం పామూరు వైపుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కనిగిరి వరకు రైల్వే లైన్ పనులు పూర్తికావడంతో అక్కడి వరకు రైళ్లు నడపాలని ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులతో పాటుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. రైల్వేశాఖకు విన్నవించారు. కనిగిరి వాసుల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసే దిశగా ఓ ముందడుగు పడింది. నడికుడి టు శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్‌లో కనిగిరి వరకు ప్యాసింజర్ రైలును నడిపేందుకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. గుంటూరు నుంచి గుండ్లకమ్మ మీదుగా కనిగిరి వరకు ఈ రైలును నడిపేందుకు గుంటూరు రైల్వే డివిజన్ అధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈ నెల 24న ఆ వివరాలు అధికారుల దగ్గరకు చేరాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం వారంలో ఆరు రోజుల పాటూ గుంటూరు నుంచి కనిగిరి వరకు ఈ కొత్త సర్వీస్‌ను నడపాలని ప్రతిపాదించారు. ఈ ప్యాసింజర్ రైలు గుంటూరులో ఉదయం 8.30 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1 గంటకు కనిగిరి చేరుకునేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2 గంట లకు కనిగిరి నుంచి బయల్దేరి రాత్రి 7 గంటలకు గుంటూరు చేరుకునే లా ప్లాన్ చేశారు. అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే పూర్తి షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు.నడికుడి టు శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్‌లో కనిగిరి వరకు రైలును నడపాలని గతంలోనే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రైల్వే అధికారులకు విన్నవించారు. ఇటీవల రైల్వే అధికారుతో మాట్లాడటంతో సానుకూలంగా స్పందించారు.

కనిగిరి రైల్వే స్టేషన్ పనులు పూర్తికావడం, ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందబాటులోకి రావడంతో ఎలాంటి ఇబ్బందులు లేవు అంటున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా పూర్తి చేయడంతో.. కొత్తగా ప్యాసింజర్ రైలును కనిగిరి వరకు నడిపేందుకు దాదాపుగా లైన్ క్లియర్ అయినట్లేనని చెబుతున్నారు. కనిగిరి నుంచి ప్యాసింజర్ రైలు ప్రారంభమైతే ఆ ప్రాంతం నుంచి రాజధాని ప్రాంతమైన గుంటూరుకు కనెక్టివిటీ కూడా పెరుగుతుందంటున్నారు. కనిగిరి మాత్రమే కాదు పొదిలి, దర్శి ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. మొత్తం మీద మార్కాపురం, పశ్చిమ ప్రకాశం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది.

## ప్రకాశం జిల్లా పోలీసుల నైట్ బీట్ చెకింగ్
### నేరాల నియంత్రణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ

ఒంగోలు: ప్రకాశం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో నైట్ బీట్ చెకింగ్ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసు అధికారులు కీలక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి పత్రాలు పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వ్యక్తులను హెచ్చరించారు. ముఖ్య కూడళ్లు, రహదారులు, గ్రామ పరిసర ప్రాంతాల్లో పోలీసుల పహారా బలోపేతం చేశారు.ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతో నేరాలను అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణి



మందమర్రి: ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబలి వంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్ లు హాజరై ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్,ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, ఉపా ధ్యక్షులు తుంగపిండి శ్రీనివాస్, దాసరి ఎల్లారం, ఆసం కొమురయ్య, నాయిని శంకర్, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, ప్రచార కార్యదర్శి కలవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ కలెక్టర్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే

నిర్మల్-భైంసా: నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేష్ మిశ్రా ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు మున్సిపల్ చైర్మన్ తుమ్మెల్ల దత్తాత్రి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముధోల్ నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై ఇరువురు చర్చించారు.పలు కీలక సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,వాటిపై సానుకూ లంగా స్పందించిన కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు,సబ్‌సెంటర్లలో గన్నీ బ్యాగులు,రవాణా సౌకర్యాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు. ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు నిర్ణయించారు.



## ఘనంగా బాల్మ్ కుంద్ వర్ధంతి వేడుకలు



**మందమర్రి టౌన్ (తెలంగాణ వాణి)**

భారత స్వాతంత్ర్య సమరయోధులు బాల్మ్కుంద్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతులు తన నివాసంలో బాల్మ్కుంద్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిఒచారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని మహనీయుల జయంతి, వర్ధంతి లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భాయ్ బాల్మ్కుంద్ దేశ స్వాతంత్ర్యం కోసం పిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రాజు, రాజయ్య, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి




**మందమర్రి టౌన్ మే 08 (తెలంగాణ వాణి విలేకరి)**

మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవా రం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పాల్గొని అర్హులైన లబ్ది దారులకు చెక్కులను మందమర్రి మండలం, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ, పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల పట్టణానికిచెందిన సీ నియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి లక్ష్మన్ కు శ్రమ శక్తి అవార్డు పొందగా తన నివాసం లొ ఏర్పాటు చేసిన సమావేశం లొ ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వివేక్ లక్ష్మన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## చోరీల నివారణపై ప్రత్యేక దృష్టి




**మందమర్రి టౌన్ మే 08 (తెలంగాణ వాణి విలేకరి)**

చోరీల నివారణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, బంగారు ఆభరణాల వ్యాపారులు,గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని అను మానాస్పద కదలికలతో ఉన్న వ్యక్తులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల ని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్ర వారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకు లు,ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు, లాడ్జిల మేనేజర్లు, యజ మానులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ, నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులకు లాడ్జిల్లో గదులు కేటాయించే సమయంలో,వారి ఆధార్ కార్డుతో అనుసంధానమై న ఫోన్ నంబర్లను పరిశీ లించిన అనంతరమే గదులు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల వరుస దొంగతనా లు జరుగుతున్నాయని, దొంగలు బంగారాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నా రని తెలిపారు. బ్యాంకు లు, ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలు,ఆభరణాల వ్యాపారులు తమ భద్ర తపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఆధునిక సీసీ కెమెరా లు ఏర్పాటు చేసి నిరంత ర పర్యవేక్షణ ఉండేలా చూడాలని అన్నారు. ఫైర్ సైరన్‌లను కూడా ఏర్పా టు చేసుకోవాలని సూచిం చారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తులను భద్రతా సిబ్బం దిగా నియమిస్తే పూర్తి స్థాయి భద్రత కల్పించవ చ్చని అన్నారు. ఈ సమా వేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్,బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్సరమేష్,బెల్లంపల్లి ఎస్ఐలు,బ్యాంకు మేనేజర్లు,గోల్డ్ షాప్ యజమానులు,లాడ్జ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇలేగాం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిర్మల్ - ఇలేగాం: మే 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ వరి రకానికి రూ.2389, బి గ్రేడ్ రకానికి రూ.2369 ధర నిర్ణయించబడిందని తెలిపారు. రైతుల పంటను వెంటనే కొనుగోలు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మరియు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించబడినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,వి.డి.సి అధ్యక్షులు రత్నాకర్,మాజీ సర్పంచ్ ఉప్పు జ్యోతి దత్తాత్రి,పంచాయతీ కార్యదర్శి సురేష్,ఐకేపీ అధికారులు,సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే : 08 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లాలో రైతు వారోత్సవాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన రిమ్స్ ఆడిటోరియంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, జిల్లాలోని మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి మత్స్యకారుడికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని, కేవలం సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా, చేపల ఉత్పత్తిలో ఆధునిక సాంకేతికతను జోడించడం



ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. చేపల పెరుగుదలకు ఆటంకంగా మారిన చెరువుల్లోని అనవసరపు కలుపు మొక్కల తొలగింపుతో పాటు, చేపలకు సోకే వ్యాధుల నివారణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేపల పెంపకంలో తీసుకోవాల్సిన శాస్త్రీయ జాగ్రత్తలు, వ్యాధుల నివారణా చర్యలపై ఈ సందర్భంగా మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఉట్నూర్ మత్స్య మార్కెటింగ్ సొసైటీ కి సంబంధించిన ప్రొసిడింగ్ ను మత్స్యకారులకు కలెక్టర్ అందజేసి, అనతంరం స్టాల్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లాయక్ మొహియుద్దీన్, సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ప్రజాప్రతినిధులు, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు

- **ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గస్తులతో సమావేశం.**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మే : 08 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

రాబోయే బక్రీద్ పండుగ జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిష్టమైన ఏర్పాట్లను పూర్తిచేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, భద్రతా చర్యలు మరియు సిబ్బంది మోహరింపుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అటుకునందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు




నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని, వ్యక్తిగత దాడులు లేదా గుంపుల దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. బక్రీద్ పండుగను పరస్పర మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పూర్తి అనుమతులు తీసుకున్న తర్వాతనే పశువులను వధించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు బి సునీల్ కుమార్, నాగరాజు, పనిధర్, ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గానికి సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు

# ఆకాశవాణి ఆదిలాబాద్ జిల్లాకు దొరికిన గొప్ప వరం

- **జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, మే : 08 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆకాశవాణి కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. స్థానిక ఆకాశవాణి కేంద్రంలో 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వాక్ థాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ వాక్ థాన్ ర్యాలీ ఆకాశవాణి కేంద్రం నుండి గాంధీ పార్క్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో ఆకాశవాణికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో తొలినాళ్లలో ప్రారంభించబడిన మొదటి మూడు ఆకాశవాణి కేంద్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ నిలవడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ కేంద్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో రేడియో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా టీబీ ముక్త భారత్




అభియాన్, ఆరోగ్య పాఠశాల మరియు కె.వి.కె ద్వారా అందుతున్న వివిధ రకాల పథకాలను గిరిజన మారుమూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఆకాశవాణి అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. టీవీలు లేదా వార్తాపత్రికలు చేరుకోలేని మారుమూల ప్రాంతాల్లో కూడా ఆకాశవాణి సమాచార వారధిగా పనిచేస్తోందని గుర్తు చేశారు. జిల్లాలోని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆకాశవాణి పాత్రను పోషిస్తుందని, గిరిజన కళలు, ఆర్కైవ్స్ ను రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి వేడుకల్లో ప్రజలందరికీ ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆకాశవాణికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ఆదిలాబాద్ కు చెందిన ఇప్పపువ్వు లడ్డు (మహువా లడ్డు) గురించి ప్రస్తావించడంతో, ఈ ప్రాంత విశిష్టత దేశమంతటికీ తెలిసిందని అన్నారు. ఒక చిన్న గొంతుక ఆకాశవాణి ద్వారా దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించడం గొప్ప విషయమని, జిల్లా ఖ్యాతిని పెంచుతున్న ఆకాశవాణి 90 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఉద్యోగులకు, కళాకారులకు హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆకాశవాణి అధికారులు కలెక్టర్ కు మెమంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి రమేశ్వర్, సుమన్వతి రెడ్డి, యాంకర్ లు లెనిన్, శ్రోతలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రగతికి ప్రణాళికాబద్ధంగా అడుగులు: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్, మే:08(తెలంగాణ వాణి ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్నతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 11 నుండి 17 వరకు చేపట్టనున్న వారాంత కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులకు శంకుస్థాపనలు చేయాలని



సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమెడియల్ తరగతులు పూర్తి చేసి, పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక రెమెడియల్ తరగతులను ప్రారంభించాలని తెలిపారు. ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. "సెలెక్టివ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్" కింద నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహించి, పాఠశాలల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా "జయశంకర్ బడిబాట", మెగా టీచర్–పేరెంట్ మీటింగ్, లైబ్రరీ డే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు "కళావైభవం" పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వారాంతంలో "విద్యా విజయోత్సవం" ఘనంగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనగణనపై అవగాహన కల్పించేందుకు భారీ మారథాన్ నిర్వహణ

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నిర్మల్, మే:08(తెలంగాణ వాణి ప్రతినిధి)**

దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు. జనగణన–2027లో భాగంగా ప్రతి పౌరుడు "స్వీయ గణన" (ావశ్రీట–జుఅబఎవతీఖఅశీఅ) విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ




జీవరత్నం, డి వై ఎస్ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎంపీడీవో

**రాజాపేట మే: 08(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజపేట మండల కేంద్రంలో ని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో భాగంగా సటు శంకరయ్య నూతన గృహప్రవేశానికి ఎంపీడీవో హౌసింగ్ ఏఈ పంచాయతీ సెక్రెటరీ ఉపసర్పంచ్ నెమలె క్యాదారి బుడిగే పెంటయ్య నమిలె మహేందర్ ఇంజ నరేష్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసిన జప్తి జనకంపల్లి సర్పంచ్



**నాగిరెడ్డిపేట మండలం మే 8:(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని జప్తి జానకంపల్లిలో శుక్రవారం రోజున నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది . ఇందులో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలు గుర్తింపుగా గృహంలో ధరించారు . లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు . గృహప్రవేశం ప్రారంభం అనంతరం పెద్దలకు అధికారులకు శాలువా కప్పి సన్మానించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎంపీఓ , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు , వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి , జిపిఓ , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## జంతు ఆరోగ్యం, సంతానోత్పత్తి శిబిరం



**నాగిరెడ్డిపేట మండలం మే 8:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ గ్రామంలో శుక్రవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జంతు ఆరోగ్యం, సంతానోత్పత్తి శిబిరం ఏర్పాటుచేసి కల్పించారు . హీట్ వేవ్ అండ్ హిట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . అలాగే దూడ ర్యాలి నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. పశువులకు చూడీ పరీక్షలు నిర్వహించారు . ఇందులో భాగంగా 44 పశువులకు పరీక్షలు నిర్వహించగా అందులో చూడి కట్టినవి8 ఉండగా , 12 పశువులకు కృత్రిమ గర్భధారణ కలిగించగా , 18 దూడలకు నత్తల మందు వేశారని తెలిపారు . పశువులకు నేటి కాలంలో వచ్చి వ్యాధుల పైన అవగాహన కల్పించి ఎలాంటి జాగ్రత్తలు వహించాను అవగాహన శిబిరంలో తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మురళి గౌడ్ , ఉప సర్పంచ్ సుకన్య , డాక్టర్ రవికుమార్ , గ్రామ కార్యదర్శి సైలేందర్ , వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు .

## ఐకెపి సెంటర్ను సందర్శించిన డిఆర్డిఓ నాగిరెడ్డి



**రాజపేట మే: 08 (తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండలంలోని వారి పెల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ ను సందర్శించి డిఆర్డిఏ నాగిరెడ్డి సెంటర్ను సజావుగా నిర్వహించమని సిబ్బందికి తెలియజేశారు. వాటిని నిర్వహించే బుక్కులను కూడా చెక్ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం మురహరి సీసీ రాజేష్ ఏ ఈ ఓ అంజయ్య గ్రామ ఐకెపి సెంటర్ కమిటీ సభ్యులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్/టౌన్: మే 08(తెలంగాణ వాణి ప్రతినిధి)**
శుక్రవారం రోజు జహీరాబాద్ పట్టణంలోని ఎన్.కన్వెన్షన్ లో జరిగిన జహీరాబాద్ మండలం రాయిపల్లి గ్రామం గంగారాం సంజీవరెడ్డి కుమారుని వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియజేశారు,ఈ వివాహా వేడుకల్లో యస్.గోపాల్,జి. మల్లేశం,చెంగల్ జైపాల్,బి. దిలీప్ తదితరులు పాల్గొన్నా రు.

# సౌదీ ఎడారిలో గొర్రెల కాపరిగా కష్టాలు పడుతున్న యువకుడు

- **రక్షించి ఇండియాకు తీసుకురావాలని ' సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**
- **స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి**




**జగిత్యాల: మే 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సౌదీ అరేబియా రాజధాని రియాద్ కు 950 కి.మీ. దూరంలోని ఎడారిలో గొర్రెల కాపరిగా అష్టకష్టాలు పడుతున్న జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం బట్టు బట్టం రాజ్ పల్లి (బిబి రాజ్ పల్లి) గ్రామానికి చెందిన దాసరి అరవింద్ (23) ను రక్షించి, స్వదేశానికి తెప్పించాలని, మోసం చేసిన ఏజెంట్ పై చర్యలు తీసుకోవాలని అతని తల్లి రాజవ్వ శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో సీఎం ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి, తగిన చర్యలు తీసుకోవాలని జీఏడీ ఎన్నారై విభాగం అధికారులను, జగిత్యాల ఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, ఏసీపీ ఉమేందర్, వాలంటీర్ పద్మా రాణి తదితరులు పాల్గొన్నారు. అరవింద్ ఫిబ్రవరి 15న ఒక ఏజెంట్ ద్వారా సౌదీ అరేబియాకు వెళ్లాడు. అక్కడ తాగునీరు, ఆహారం, విద్యుత్, సరైన వసతి సదుపాయాలు లేక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నాడు. ఈమేరకు ఆయన పంపిన వీడియోలు వైరల్ అయ్యాయి. యజమాని బలవంతంగా అతని వాట్సాప్, ఫేస్‌బుక్ ఖాతాలను తొలగించి, ఇండియా సిమ్ కార్డును కూడా లాక్కున్నాడు. రూ.90 వేలు తీసుకున్న ఏజెంట్, 'ప్యాకింగ్ వర్కర్' ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి, ఎడారిలో గొర్రెల కాపరిగా పని చేయిస్తున్నాడని ఆ వినతిపత్రంలో వివరించారు.

# వ్యవసాయ మార్కెట్ సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**ఇబ్రహీంపట్నం మే 8 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ యాల్లో తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే ధాన్యాన్ని దగ్గరున్న గోదాములకు చేర్పించాలని సంబంధిత అధికారులను మార్క్ ఫెడ్ డిఎంతో మాట్లాడి ధాన్యాన్ని పంపించే ఏర్పాట్లుబర్దన్ లేకపోవడంతో బర్దన్ కూడా ఇప్పించాలని అధికారులను చెప్పడం జరిగింది మార్కెట్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.కొంత లారీ కొరత కూడా ఉండటంతో లారీలను కూడా మాట్లాడి తొందరగా ధాన్యాన్ని పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని రాజేందర్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, కోరుట్ల ఏఎంసి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగాధర్,సర్పంచులు పోనకంటి వెంకట్,తరి రామానుజన్,ఏఎంసీ డైరెక్టర్లు బూస రాజేశ్వర్, అశోక్,గుమ్మల రమేష్, తిమ్మని రాములు, రాజారెడ్డి, భూమరెడ్డి, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కంతి ప్రమోద్, సందరెడ్డి, జగన్,శ్రీను, రమేష్,కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి

**రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా.**

**ఇబ్రహీంపట్నం మే 8 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రోడ్డుపై రైతులు అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ధర్నా చేపట్టారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులకు చికెన్,థమ్సప్ ఇస్తేనే తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించారు విషయం తెలుసుకున్న తహసిల్దార్ వరప్రసాద్ అక్కడికి చేరుకొని రైతు సమస్యలు విని పై అధికారులకు తెలుపుతానని మార్క్ ఫెడ్ డిఎం,మెట్ పల్లి ఆర్ డి ఓ నరసింహారావు తో ఫోన్లో మాట్లాడారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తానని తాహసిల్దార్ తెలపడంతో రైతులు ధర్నా విరమించారు.ఎస్సై జి నవీన్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింతకుంట శంకర్,ఏలేటి చిన్నారెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నేమురి సత్యనారాయణ,జెడి సుమన్,రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే స్థాయిని మరిచిన కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

- **బండి సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకుల డిమాండ్**

**హుస్నాబాద్ మే 8 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిని మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి బండి సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధి, వ్యక్తిగత విమర్శలు చేస్తూ దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. అలాగే తెలంగాణ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వ పనితీరుపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, ఇరుగు దిండ్ల రాజ్ కుమార్, గుగులోత్ తిరుపతి నాయక్, లక్పత్ నాయక్, జంగపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లం, ఎమ్. సమ్మిరెడ్డి, నాయకులు తీగల చంద్రం, బానోత్ అనిల్ కుమార్, లావుడియా రైనా నాయక్, కోమటి శ్రీనివాస్, బత్తిని జీవన్ గౌడ్, కొండ్ల సంజీవరెడ్డి, నేరెళ్ల రమేష్, ఇటుకల రాజశేఖర్, ఆవుల కుమార్, జీల కనకయ్య, వికాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం- ఏఎంసీ చైర్మన్

**ధర్మారం :మే 08(తెలంగాణ వాణి )**
ఇటీవలకురిసిన అకాల గాలి వానతో ధర్మారం మండలంలోని దొంగతుర్తి, రామయ్యపల్లి, నర్సింహులపల్లి వరిదాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పోసిన ధాన్యం తడిసి రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతు తడిసినప్రతి వరిగింజలను కొనుగోలు చేయాలని ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ రూప్లా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన వారి ధాన్యం గింజలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఇలాంటి అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి హమ్మయ్య, నరసింహులపల్లి సర్పంచ్ ఆవుల మల్లయ్య, నంది మేడలో సర్పంచి వీర్పాల్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, ఈదుల శ్రీనివాస్, బద్దం గంగారెడ్డి,అలువాల రాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరెమ్ చిరంజీవి, ధర్మారం వార్డు సభ్యులు దేవి కిషోర్, నాయకులు ఉత్తం రాజన్న, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి సహకారంతో షెడ్లకు భూమి పూజ

**ధర్మారం: మే 08( తెలంగాణ వాణి )**
ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో గొర్రెల కాపరులకు గొర్ల షెడ్డు విజిరామ్ జి (మహాత్మ గాంధీ ఉపాధిపథకం)లో గొర్ల షెడ్డు కు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు రెండు షెడ్లకు శుక్రవారం భూమి పూజ చేసి ముగ్గు పోసిన సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు,ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తిగుళ్ల కవిత సతీష్ రెడ్డి, వార్డు సభ్యులు బుసరాజుల శ్రీనువాసు, రాపెల్లి శ్రీకాంత్, బేధగం హారిక అంజయ్య, నిట్టులక్ష్మి రాయలింగు,తిగుళ్ల రవళి కిరణ్, జెయి మల్లన్న, పీల్డ్ అసిస్టెంట్ చందు, గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం నాయకులు, గొర్రెల కాపరులు పాల్గొన్నారు,

## అక్కన్నపేటలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**హుస్నాబాద్ మే 8 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పర్యాటక రంగాలతో పాటు హుస్నాబాద్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు. అలాగే ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, కళ్యాణ లక్ష్మి, ఇంది రమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పెద్ది ప్రవీణ్, స్థానిక సర్పంచ్ జన్నారపు సంపత్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి గ్రామ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి అభినందనీయం.

**సర్పంచ్ బంక లక్ష్మీ.**



**హుస్నాబాద్ మే 8 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ మాట్లాడుతూ తోటపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి 125 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, తోటపల్లి నుండి గుడిబండ వరకు తార్ రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్లు, పాఠశాల నిర్మాణం, ప్రహరీ గోడ కోసం రూ.17 లక్షలు, గ్రామంలోని సీసీ రోడ్ల కోసం రూ.38 లక్షలు, ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం రూ.5 లక్షలు, అంగన్‌వాడీ పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి రూ.48 వేల నిధులు కేటాయించినట్లు తెలిపారు.తోటపల్లి బస్ స్టాప్ వద్ద మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం రూ.2.80 లక్షలు, మహిళా భవనం నిర్మాణానికి రూ.10 లక్షలు, తోటపల్లి ఏటీసీ సెంటర్‌కు రూ.1.41 కోట్లు మంజూరు చేయడం గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని గుర్తిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి కేక్ కట్ చేసి వారికి అల్పాహారం తో పాటు, స్వీట్ కేక్ ను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే కూడా కేక్ కట్ చేసి వారికి అందజేశారు.తోటపల్లి అభివృద్ధి దిశగా గ్రామ ప్రజలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, నాయకులు పంపర సంపత్, ఎస్. రమేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దు.. వేముల సుభాష్

- రైతులకు అండగా మేముంటాం
- మొత్తం వడ్లను మిల్లులకు తరలించే బాధ్యత మాదే



**జగిత్యాల /బుగ్గారం:08 మే (తెలంగాణ వాణి ప్రతినిధి )**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం పలు గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ శుక్రవారం రోజున గ్రామాలన్నీ పర్యటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలమేరకు పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఈ సందర్భంగా వేముల సుభాష్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దు వారి మాటలు నమ్మి రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దు వడ్ల గింజ గింజకు మిల్లులకు తరలించే బాధ్యత మాదేనంటూ అని భరోసా ఇచ్చారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో అకాల వర్షానికి తడిచిన వడ్లను కూడా ఎలాంటి తప్పా, తాలు నిబంధనలు లేకుండా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు బీర్పూర్ తిరుపతి, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, శేఖల్ల సర్పంచ్ పర్స రమేష్, చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగారాం చందయ్యపల్లె సర్పంచ్ గాదె మహేష్,తాండ్ర సత్యనారాయణ రావు,బత్తుల తిరుపతి ,గజ్జెల విజయ్ బండారి మహేష్,రెంటం శ్రీధర్,కుంట మహేష్ ,గాలిపెల్లి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలిలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల: మే 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని జగిత్యాల మండలం చల్ గల్, మేడిపెల్లి మండలం పోరుమల్ల గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు.ఈ పరిశీలనలో మండల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని సాధించాలి

- ధాన్యం కొనుగోళ్ల వేగాన్ని వెంటనే పెంచాలి
- వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలి



**పెద్దపల్లి: మే, 08(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్, ట్యాబ్ ఎంట్రీలు, కొనుగోలు కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ప్యాడీ లోడింగ్ పనుల ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్‌చార్జ్‌లు సమర్థవంతంగా పర్యవేక్షించడం లేదని గమనించినట్లు తెలిపారు. ఇకపై ప్రతి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం వేగంగా రైస్ మిల్లులకు చేరేలా సెంటర్ ఇన్‌చార్జ్‌లు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.జిల్లాలో ఇంకా 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, కొనుగోళ్ల వేగాన్ని తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గత సీజన్‌లో రోజుకు 14 నుండి 15 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోళ్లు జరిగాయని, ప్రస్తుతం రోజుకు కేవలం 8 వేల మెట్రిక్ టన్నుల మాత్రమే కొనుగోలు జరుగుతోందన్నారు. వెంటనే కొనుగోళ్ల వేగం పెంచి రోజుకు కనీసం 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలని, రేపటి నుండి రెట్టింపు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరగాలని తెలిపారు. ప్రతి కేంద్రం నుండి రోజువారీగా ఎక్కువ సంఖ్యలో వాహనాల ద్వారా ధాన్యం లిఫ్టింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు.
ధాన్యం లోడింగ్ ప్రక్రియను తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్‌చార్జ్‌లు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం వచ్చే వారం భారీ వర్షాలు ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ట్యాబ్ ఎంట్రీలు ప్రస్తుతం 80 శాతం వరకు మాత్రమే నమోదవుతున్నాయని, ఉదయం ఒక కేంద్రాన్ని సందర్శించినప్పుడు కేవలం 60 శాతం ఎంట్రీలు మాత్రమే నమోదై ఉన్నట్లు గమనించినట్లు తెలిపారు. ఈ పరిస్థితిని వెంటనే సరిచేసి ఈరోజే 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.రెండో శనివారం, ఆదివారం రోజుల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తప్పనిసరిగా పని చేయాలని, ధాన్యం కొనుగోళ్లు నిరంతరంగా కొనసాగాలని తెలిపారు. కొనుగోళ్ల సమయంలో తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు స్థానిక రైతుల ధాన్యానికే రైస్ మిల్లుల్లో ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడులు కూడా అధికంగా రావడంతో హమాలీల కొరత తలెత్తే అవకాశం ఉందని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా హమాలీలను సమీకరించాలని అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో డీసీవో శ్రీమాల,డీసీఎస్ఓ శ్రీనాథ్, అడిషనల్ డీఆర్‌డీవో రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, రైస్ మిల్ నిర్వాహకులు,లారీ అసోసియేషన్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## 24% ఎచ్ఆర్ఏ కోసం ఎం ఎల్ ఏను కలసిన ఉపాధ్యాయుల బృందం

**పటాన్ చెరు, మే 8, (తెలంగాణ వాణీ రిపోర్టర్)**
పటాన్ చెరు డివిజన్ పరిధి లోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా 24 శాతం ఎచ్ ఆర్ ఏ అమలు చేయడం లేదని పటాన్ చెరు డివిజన్ పి ఆర్ టీ యు టీ ఎస్ సంఘం అధ్వర్యంలో స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి ఒక వినతి పత్రం ద్వారా వివరించారు. శుక్రవారం ఉదయం పటాన్ చెరు డివిజన్ బాధ్యులు స్థానిక శాసన సభ్యులను కలిసి, ఉపాధ్యాయుల చిరకాల కోరిక అయిన 24% ఎచ్ ఆర్ ఏ (ఇంటి అద్దె,) అమలుపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి విస్తరించిన నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలు జీ ఎచ్ ఎం సి పరిధికి 8 కి.మీ దూరంలో ఉన్నాయనీ వారు తెలిపారు. నిబంధనల ప్రకారం



ఈ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 24% ఎచ్ ఆర్ ఏ వర్తింప జేయాలని ఎం ఎల్ ఏ కు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పీ ఆర్ టీ యు టీ ఎస్ విన్నపం పై జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. సమస్యను వివరించి, దీనిని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మండల అధ్యక్షులు మహారెడ్డి విఠల్ రెడ్డి, జిన్నారం మండల ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, రామచంద్రపురం ప్రధాన కార్యదర్శి మంద అశోక్ రెడ్డి, అమీన్ పూర్ అధ్యక్షులు మెరుగు ఆనంద్ తో పాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులు దావునూరి చంద్రశేఖర్, మొగిలి మాల, దేవదాస్, రవి కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో నమ్రతకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, మే 8 (తెలంగాణ వాణి రిపోర్టర్)**
హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఇ. నమ్రత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గది ఉష్ణోగ్రత వద్ద విష వాయు సంవేదక అనువర్తనాల కోసం టైటానియం డయాక్సైడ్ (ఀఴూ2)-డోప్ చేసిన లోహ-కర్బన చట్రాలు (మీఫీ) ఉత్పన్నాలు, పోర్ఫిరిన్ ఆధారిత మీఫీల సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ నమ్రత చేసిన డాక్టరల్ పరిశోధనలో, సాధారణ పరిస్థితులలో ప్రమాదకర వాయువులను, ముఖ్యంగా అమ్మోనియాను గుర్తించడానికి ఒక వినూత్నమైన విధానాన్ని అందిస్తుందని తెలియజేశారు. పర్యావరణ భద్రత, ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తూ, ఆమె తన పరిశోధనలో టైటానియం డయాక్సైడ్(ఀఴూ2)ను లోహ-కర్బన చట్రాలు (మీఫీ), పోర్ఫిరిన్ ఆధారిత నిర్మాణాలతో అనుసంధానించి అధునాతన సెన్సింగ్ పదార్థాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ నూతన మిశ్రమ పదార్థాలు సాంప్రదాయ పదార్థాల తో పోలిస్తే మెరుగైన సున్నితత్వం, ఎంపిక సామర్థ్యం, వేగవంతమైన ప్రతిస్పందన, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయన్నారు. గది ఉష్ణోగ్రత వద్ద అమ్మోనియాను సమర్థవంతంగా గుర్తించడంలో జింక్-డోప్ చేసిన



టైటానియం డయాక్సైడ్ / జింక్ ఆక్సైడ్ మిశ్రమం, పోర్ఫిరిన్ ఆధారిత హైబ్రిడ్ల యొక్క అద్భుతమైన పనితీరును ఈ అధ్యయనం ప్రస్ఫుటీకరించినట్లు తెలిపారు. ఇది వాస్తవ ప్రపంచ అనువర్తనాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, శక్తి సామర్థ్యం గల పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ నమ్రత పరిశోధన, పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ఆరోగ్య సంరక్షణ నిర్ధారణ వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశం ఉన్న తదుపరి తరం గ్యాస్ సెన్సార్ టెక్నాలజీల కు గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ నమ్రత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధనిక పేద తేడా లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు...

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్....**

**రాయికల్:మే 08(తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో శుక్రవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజేంగి నందయ్య 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,రంగు ధను శ్రీ వంశీ ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న పిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూల్ నాణ్యమైన విద్యా అంగన్వాడి లతో సాధ్యం అని,గతంలో మూటపల్లి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని,జగిత్యాల వ్యవసాయ మార్కెట్లో గత ఏడాది 1151మెట్రిక్ టన్నులు మక్కలు 487 మంది రైతుల దగ్గర కొనుగోలు చేస్తే,ఈ సీజన్ ఇప్పటి వరకు 2600 మెట్రిక్ టన్నులు



మక్కలు 697 మంది రైతులు నుండి కొనుగోలు చేయటం జరిగింది.రైతులు ఆలోచన చేయాలని కోరారు.ఈరోజు 15 వేల గన్ని సంచులు మక్కల తరలింపుకు తెప్పిస్తున్నాం.మొక్క జొన్న ,వడ్లు కొనుగోలు కు ప్రభుత్వం చిత్త శుద్ధి తో ఉంది.కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కి,ఎఫ్ సి ఐ ధాన్యం సేకరణ చేయక అన్ని రైస్ మిల్లులు ధాన్యం పూర్తిగా నిండి ఉన్నాయి.కేంద్రం లారీలకు జి పి ఎస్ పెట్టడం వల్ల కూడా ఆలస్యం అయింది.రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న ఒక్క క్వింటాల్ కొంటే 1000 వరకు నష్టం వస్తుంది.మార్క్ ఫెడ్ 10 వేల కోట్ల నష్టాల్లో ఉంది అని అన్నారు.రాయికల్ మండలం లో చెక్ డ్యామ్ ల నిర్మాణం తో భూగర్భ జలాలు పెరిగాయి. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ సమస్య సత్వర పరిష్కారం చూపుతా అని అధికారులు కు ఫోన్ ద్వారా తెలిపారు.మహిళా సంఘాల నిర్మాణానికి నిధుల రెడీ గా ఉన్నాయి.మహిళా సమాఖ్య సభ్యులు మహిళలు ప్రమాద వశాత్తూ మరణిస్తే 10 లక్షల,సహజ మరణం 2 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుంది.జిల్లా కేంద్రం లో 5 కోట్ల తో ఇందిరా మహిళ శక్తి భవనం నిర్మాణం.ధనిక పేద తేడా లేకుండా ప్రతీ ఒక్కరికి 5 లక్షలు ఇందిరమ్మ బీమా పథకాన్ని త్వరలో అమలు చేయబోతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెం కీర్తన రమేష్,ఉప సర్పంచ్ రాజ్ కుమార్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,ఎమ్మర్వో నాగార్జున,కోల శ్రీనివాస్, సర్పంచుల ఫోరమ్ బెజ్జంకి మోహన్,సురేందర్ నాయక్,ఏఈ ప్రసాద్,మాజీ సర్పంచ్ తిరుపతి,గ్రామ నాయకులు రాజేశం, ఆరే శ్రీనివాస్ పవన్ హనుమాన్ రెడ్డి,దామోదర్,వేణు, రాజేందర్ రెడ్డి, రఘు, నాసిర్,జలంధర్ రెడ్డి,గ్రామస్తులు, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**హుస్నాబాద్ మే 8 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని 13వ వార్డు ఇన్చార్జి పచ్చిమట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలనుపురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యకర్తలు,వార్డు ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి హస్సేన్, కాంగ్రెస్ నాయకుడు బోనగిరి రాజు, ఎండి ఇలియాస్,ఎస్.కె. అజీమ్ పాషా,బత్తుల రాజు,నరసయ్య, ఐలేని రాధ,పార్నంది హేమలత, గంగు కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో జనగణన ర్యాలీ



**జగిత్యాల: మే 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల జిల్లాలో జనగణన--2027 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జనాభా గణన ర్యాలీ కార్యక్రమంను నిర్వహించారు. మినీ స్టేడియం నుండి మున్సిపల్ పార్క్ వరకు నిర్వహించిన ఈ అవగాహన రన్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ, జగిత్యాల మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు జనాభా లెక్కల సేకరణ ఎంతో కీలకమని తెలిపారు. ఈసారి ప్రభుత్వం ప్రజలకు స్వీయ గణన చేసే అవకాశాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమయ్యే జనగణన కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ జనాభా లెక్కల్లో సరైన వివరాలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే జనగణన--2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల బీట్‌ను సందర్శించిన జీవన్ రెడ్డి



**జగిత్యాల: మే 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ను శుక్రవారం నాడు మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మొక్కజొన్నను విక్రయానికి తీసుకువచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు మొక్కజొన్న రైతులు బీట్ లో పడుతున్న కష్టాలతో పాటు నిన్న కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం గురించి తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం



**వనపర్తి , మే 8, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**

నిత్యం ప్రజల్లో ఉండి పోరాటాలు చేస్తున్న ప్రజా నాయకులు తెలుగుదేశం పార్టీ ఎన్నికల అధికార ప్రతినిధి కొత్త గొల్ల శంకర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగిగా రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మిక నాయకులు మూర్తిని మర్రికుంట దగ్గర ఉన్న బెల్లం టీ హోటల్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇద్దరూ కార్మిక నాయకులను సన్మానించడం మా అదృష్టమని అందులో టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ ని, ఆర్టీసీ నాయకుడు మూర్తిని సన్మానించడం ప్రజల దృష్టిలో ఒక గొప్ప అవకాశం అని భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నాయిగంటి నరసింహ శర్మ, శివకుమార్, రామస్వామి, నాగరాజు, అశోక్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక, నారాయణలను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు



**నకిరేకల్ : మే 8 (తెలంగాణ వాణి)**

తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా శ్రీమతి గుంజ రేణుక నారాయణ నియమితులైన సందర్భంగా హైదరాబాదులోని తమ సొంత నివాసంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు మరియు తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంగం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు మరియు తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ , సోషల్ మీడియా ఇన్చార్జ్ శివరాత్రి గోపి, తెలంగాణ వాణి ప్రతినిధి గోవర్ధన్ మరియు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలి

- **ఈ నెల 10 వ తేదీతో ముగియనున్న స్వీయ గణన గడువు**
- **జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల,మే 08 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలని, ఈ నెల 10 వ తేదీతో స్వీయ గణన నమోదు గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రకటన జారీ చేశారు.స్వీయ గణన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తిభద్రంగా ఉంటుందని వెల్లడించారు. 34 ప్రశ్నలకు సరైన సమాచారం నమోదు చేసి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.జనగణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 కు సంప్రదించాలని,ఈ నంబర్ 24×7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

**నేడు జిల్లా కేంద్రంలో మారథాన్ :**

జనగణన - 2027 తొలి దశపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రం సిరిసిల్లలోని అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నేడు ఉదయం 7 గంటలకు మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలోని ప్రజలు ఈ మారథాన్ లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- **ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి**
- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల: మే 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్ బజార్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు విధానం, తేమ శాతం పరీక్షలు, తూకం ప్రక్రియ, నిల్వలు, రవాణా తదితర అంశాలపై అధికారులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు తీసుకువచ్చే మొక్కజొన్న కు సరైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని,



టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రకృతి రైతులపై కన్నెర్ర చేస్తే ప్రజా ప్రభుత్వం కడుపులో పెట్టుకుని భరోసా కల్పిస్తుందని అన్నారు.

వర్షం ఏ సమయంలో వస్తుందో చెప్పలేని పరిస్థితి ఉన్నందున రైతులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అకాల వర్షాల పట్ల రైతుల కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు.జిల్లాలో అందరికి అందుబాటులో ఉంటానని ఏవైనా సమస్యలుంటే వెంటనే దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతులకు భరోసా కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా కల్లాల్లో కుప్పలపై రాత్రి సమయాల్లో టార్పాలిన్ కప్పి ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తూకం యంత్రాలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. అకాల వర్షాల వల్ల ఏర్పడిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం తగిన విధంగా ఆరబెట్టాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, మే:08(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను



గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల రహిత గ్రామంగా కమలాపూర్

- **బెల్ట్ షాప్ నిర్వాహకులు సహకరించాలి**
- **బెల్ట్ షాప్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేసిన గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్**

**కమలాపూర్ తెలంగాణ వాణి ప్రతినిధి ( మే 8 )**

బెల్ట్ షాపుల రహిత గ్రామంగా కమలాపూర్ ను తీర్చిదిద్దడానికి సహకరించాలని బెల్ట్ షాపుల నిర్వాహకులకు కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 15 నుంచి కమలాపూర్ లో బెల్ట్ షాపులు పూర్తిగా నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానం చేసిన నేపథ్యంలో బెల్ట్ షాప్ ల నిర్వాహకులతో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సమయపాలన లేకుండా విచ్చల విడిగా మద్యం అధిక ధరలకు విక్రయాలు సాగిస్తూ అనేక అనర్థాలకు రోడ్డు ప్రమాదాలకు నేరాలు పెరిగేందుకు కారణమవుతున్న బెల్ట్ షాపులు కమలాపూర్ లో లేకుండా చేసేందుకు గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానం చేసింది. గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి బెల్ట్ షాపుల



నిషేధంకు బెల్ట్ షాపుల నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని సర్పంచ్ పబ్బు సతీష్ కోరారు. ఈ నెల 15 వ తేదీ నుంచి గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిగా నిషేధం అమలు అవుతుంది. ఈ నిషేధాన్ని ధిక్కరించి ఎవరైనా బెల్ట్ షాపులో మద్యం విక్రయిస్తే వారికి రూ.10 వేల జరిమాన విధించబడుతుంది. పట్టించిన వారికి రూ.2 వేల బహుమతి అందించబడుతుందని అన్నారు. బెల్ట్ షాపుల నిషేధానికి అన్ని వర్గాల ప్రజలు, బెల్ట్ షాపుల నిర్వాహకులు, ఆప్కారి అధికారులు, పోలీసులు సహకరించాలని సర్పంచ్ కోరారు. బెల్ట్ షాపులు బంద్ చేసిన వారికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేందుకు సహకరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ నిర్ణయానికి మద్దతు తెలిపిన బెల్ట్ షాప్ నిర్వాహకులు**

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్ట్ షాపులు నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయానికి పలువురు బెల్ట్ షాప్ నిర్వాహకులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ మేరకు పచ్చిమట్ల సదానందం అనే బెల్ట్ షాప్ నిర్వాహకుడు గ్రామపంచాయతీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ స్వచ్ఛందంగా తన బెల్ట్ షాప్ నిర్వహణను బందు చేసుకుంటున్నారని గ్రామపంచాయతీకి నికితపూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా సదానందం ను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక మండలి సభ్యులు అభినందించారు.

# ఆకాశవాణి వాకథాన్ విజయవంతం

- **ఆకాశవాణి సేవలు అద్వితీయం**
- **స్టేషన్ హెడ్ ఇల్లందుల రవికుమార్**
- **రైతన్నకు చేరువలో ఆకాశవాణి**
- **అడిషనల్ డైరెక్టర్ డా. ఆర్. ఉమా రెడ్డి**

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,(మే 8) :**

ఆకాశవాణి వాకథాన్ విజయవంతం అయ్యిందని ఆకాశవాణి వరంగల్ కేంద్రం కార్యక్రమ నిర్వహణ అధికారి, ప్రోగ్రాం హెడ్ మరియు స్టేషన్ ఇంచార్జ్ ఇల్లందుల రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శుక్రవారం ఉదయం వాక్ థాన్ నిర్వహించారు.ఆకాశవాణి ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వరకు సాగి మళ్లీ ఆకాశవాణిని చేరుకున్నదన్నారు.విపత్కర పరిస్థితుల్లో సైతం ఆకాశవాణి సేవలు అద్వితీయమన్నారు. స్థానికంగా ఉన్నటువంటి కవులు, రచయితలు,కళాకారులు మరియు వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి ప్రతిభావం తులతో, నిష్ణాతులతో పలు రకాల



కార్యక్రమాలను అందించి వరంగల్ ఆకాశవాణి అందరి మన్ననలు పొందిందని అన్నారు .ఆకాశవాణి వరంగల్ కేంద్రానికి దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందని, స్థానికంగా ఉన్నటువంటి ఎంతోమంది మేధావులు సైతం ఆకాశవాణి ద్వారా పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆకాశవాణి సేవలు అద్వితీయమని కొనియాడారు.90 వసంతాల వేడుకల్లో గత 11 నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను వాక్ థాన్ ద్వారా ప్రజలకు పునరంకితం కావాలని ఆశయంతో ఉన్నామని,జూన్ 8వ తేదీ వరకు ఇటువంటి వినూత్న ,సృజనాత్మక కార్యక్రమాలు మరెన్నో శ్రోతలకి అందించనున్నామని తెలిపారు.గౌరవ అతిథిగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి అనేక కార్యక్రమాలను రైతులకు చేరువ చేయడంలో ఇక్కడ ఉన్నటువంటి శాస్త్రవేత్తలు, అధికారులు ఎంతగానో తోడ్పడుతున్నారని, మునుముందు రైతులకు మరిన్ని కార్యక్రమాలు అందించాలని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పి.ఆర్.ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆకాశవాణితో తన చిరకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది శ్రీనివాస్,శివ,నరేష్, విజయలక్ష్మి, శ్రీనివాసరాజు,శ్రీనివాస చారి,ఉషశ్రీ, ,రామ్మూర్తి,రామ్మోహన్,అనిల్ ప్రసాద్ తో పాటు వ్యాఖ్యాతలు,విశ్రాంత ఉద్యోగులు,శ్రోతలు,విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రాణహిత ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన మంత్రులు

**ఆసిఫాబాద్/కౌటాల:మే 08 (తెలంగాణ వాణి)**

ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి గ్రామం వద్ద నిర్మించబోయే ప్రాణహిత బ్యారేజ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు మరియు వివేక్ వెంకటస్వామి ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించడంతో పాటు ప్రాజెక్టు యొక్క ఎత్తు మరియు కాల్వల సామర్థ్యం గురించి ఇరిగేషన్ అధికారు లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తుమ్మిడి హెట్టి పుష్కర ఘాట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గారికి తెలంగాణ ప్రభుత్వం తరపు న ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు లేఖ రాశారని,వచ్చేవారం మహారా ష్ట్ర ముఖ్యమంత్రితో భేటీ అయి బ్యారేజ్ యొక్క ఎత్తు ను నిర్ధారిస్తామని తెలిపారు. మహారాష్ట్రలో ముంపు ప్రాంతాలకు నష్టపరిహారం ఇచ్చి అక్కడి రైతులను ఆదుకుంటామని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం మోసపూ రితంగా ఈ ప్రాజెక్టును మేడి గడ్డకు తరలించి తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వా యిహరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, బెల్లంపల్లి శాసనసభ్యులు జి.వినోద్, కలెక్టర్ హరిత, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,అడిషనల్ కలెక్టర్ డేవిడ్,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## సజావుగా మొక్కజొన్న కొనుగోళ్ళు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల:మే 08 (తెలంగాణ వాణి)**

మొక్కజొన్న కొను గోళ్ళు సజావుగా సాగుతు న్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు.కోరుట్ల నియోజకవర్గఓ లోని కోరుట్ల పట్టణ మార్కెట్ యార్డ్,ఇబ్రహీంపట్నం మండ లం కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు శుక్ర వారం ఆయన సందర్శిం చారు.ఈ సందర్భం గా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లా డుతూ గురువారం కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం తప్పకుండా కూడా చేస్తుందని రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. గడచిన ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కొనుగోళ్లలో ఆలస్యం జరుగుతుందని రైతులను ప్రభుత్వం ఇబ్బం దులు పెడుతుందనడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపు కుందని కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం కొనుగోలు కేంద్రాలు సజావుగా నిర్వహిస్తుందని అన్నారు.గోదాములు లేక ఇబ్బందులు ఉన్నాయని వాటికోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేపడుతున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సీఐ ధాన్యాన్ని తరించాల్సి ఉండగా తరలించకపోవడం గోదాశీలేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకు లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌లో ప్రజలు పాల్గొనవద్దు కార్పొరేటర్ అంజన్ కుమార్

## టీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు కట్టిపెట్టాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు మానుకోవాలి
- కౌశిక్ రెడ్డికి కాంగ్రెస్ హెచ్చరిక



**కరీంనగర్:మే 08 (తెలంగాణ వాణి)**

గత కొన్ని రోజులుగా కరీంనగర్‌లో టీఆర్ఎస్, బీజేపీ నాయకులు పరస్పరం ఆరోపణలు,ప్రత్యారోపణలు చేసుకుంటూ దాడులు, ప్రతిదాడులకు పాల్పడుతు న్న తీరును కరీంనగర్ పట్టణ ప్రజలు గమనిస్తున్నారని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మండిపడ్డారు.అంజన్ కుమార్ మాట్లాడుతూ."రొట్టె కోసం జంతువులు కొట్లాడుకు న్నట్టు టీఆర్ఎస్,బీజేపీ నాయకులు వ్యవహరిస్తు న్నారు.కరీంనగర్‌లో శాంతి భద్రతల సమస్య సృష్టించాలని బీఆర్ఎస్ నాయకు లు,వారి నేత కేటీఆర్,ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇష్టాను సారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై దూషణలకు దిగుతున్నారు.ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి మీ డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని హెచ్చ రించారు. "బిఆర్ఎస్ నేడు తలపెట్టిన బంద్‌లో కరీంనగర్ పట్టణ ప్రజలు ఎవరూ పాల్గొనవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న డ్రామా మాత్రమే.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్ఎస్,బీజేపీ కలిసిమెలిసి ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందే.ఇప్పుడు ప్రజల దృష్టి మరల్చడానికి ఈ దాడుల డ్రామా ఆడుతున్నా రు" అని అంజన్ కుమార్ ఆరోపించారు."ప్రజలు బీఆర్ఎస్ డ్రామాల ను గమనించాలి. కరీంనగర్ లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదు.అభివృద్ధిపై దృష్టి పెట్టండి,అనవసర రాద్ధాంతాలు ఆపండి"అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు జగన్ రెడ్డి వారాల నర్సింగ్ పార్వతుల మల్లేశం చాడ గుండా బుచ్చిరెడ్డి సరళ ప్రసాద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## నేటి కరీంనగర్ బందుకు నగర ప్రజలు సహకరించాలి :ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్:మే 08 (తెలంగాణ వాణి)**



ప్రజాస్వా మ్యంలో రాజకీయ పార్టీల మధ్యన వైరుధ్యం ఉండొచ్చు, భేదాభిప్రాయాలు ఉండొచ్చు. కానీ కరీంనగర్ చరిత్రలో ప్రప్రథమంగా నా క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వ ఆస్తులను,ప్రజల ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.నిన్నటి రోజు గురువారం నా క్యాంపు కార్యాలయం పై దాడి ఘటన ను నిరసిస్తూ శనివారం కరీంనగర్ నగర బంద్ కు పిలుపునిస్తున్నామని ఈ బందుకు కరీంనగర్ నగర అన్ని వర్గాల ప్రజలతో పాటు,వ్యాపార వాణిజ్య సంస్థలు,బందుకు శాంతియు తంగా మద్దతు ఇవ్వాలని,ఈ బందుకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులందరూ శాంతి యుతం గా బంధులో పాల్గొని సహక రించాలి.

# షరతులు లేకుండా తక్షణమే ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయండి

**చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్**

**జూలూరుపాడు: మే 08 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**





షరతులు లేకుండా ధాన్యం, మొక్కజొన్నలు తక్షణమే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సొసైటీ కొనుగోళు వద్ద ధర్నా,ఈరోజు జూలూరుపాడులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రాలలో అకాల వర్షాలకు తడుస్తున్నటువంటి వరి ధాన్యం మొక్కజొన్నలు తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సొసైటీ కొనుగోలు కేంద్రం ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ,అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలలో వేలాది బస్తాలు ధాన్యం, మొక్కజొన్నలు ములుగుతోందని అన్నారు. నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చిన పంటను తేమ శాతం ఎక్కువగా ఉందని, తాలు ఎక్కువగా, రంగు మారింది అంటూ అధికారులు పలు విధాలుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.పంట వివరాలను నమోదు చేయడానికి యాప్ మూసివేశారని, దీనిపై అవగాహన లేక పంట వివరాలు నమోదు చేయలేదని తెలిపారు. అధికారులు రైతు యాప్ ను నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. దీనిని అవకాశం గా తీసుకున్న పలువురు ప్రైవేట్ వ్యాపారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను నిలువునా ముంచుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు, మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి పంట నష్టం జరుగుతుందని అన్నదాతలు ఆగమాగం అవుతున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రి పగలు లేకుండా వర్షం పడుతుందేమో అని కాపు కాయాల్సి వస్తుంది దీనివల్ల రైతులు కూడా ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో ఘోరంగా విఫలం చెందుతుందని విమర్శించారు.ఇకనైనా షరతులు లేకుండా రైతులు పండించిన మొత్తం పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల యావత్ రైతాంగాన్ని సమీకరించి ఆందోళన కు దిగుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, ఎల్లంకి మధు ,తూము కోటయ్య , సిరిపురపు వెంకటేశ్వర్లు ,గార్లపాటి వీరభద్రం, ఎల్లంకి శీను , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్:మే 08(తెలంగాణ వాణి)**





రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా సేవా కార్యక్రమా లు, సంబరాలు నిర్వహించారు నగరవ్యాప్తంగా అన్నదా నం,రక్తదానం,ఉచిత వైద్య శిబిరాలు,మజ్జిగ పంపిణీ,కేక్ కటింగ్‌లతో పండుగ వాతావ రణం నెలకొంది. ఈ సందర్భంగా ఇందిరా చౌక్ వద్ద జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై పుట్టినరోజు కేకు కట్ చేయడంతో పాటు మజ్జిగ పంపిణీ చేసినారు, బాణాసంచా కాల్చి సంబ రాలు జరుపుకున్నారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లా డుతూ ఒక విద్యార్థి నాయ కునిగా అనేక ఉద్యమాలు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సా కారం చేయడంలో భాగంగా కీలక పాత్రను పోషించడంతో పాటు నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తున్న పొన్నం ప్రభాకర్ పుట్టినరోజును రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు కార్యకర్తలు ఆనందంగా జరుపుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రజా క్షేత్రంలో వారు ప్రజలకు సేవలు అందించాలని వారి సారథ్యం లో బీసీ బిల్లు ప్రవేశపెట్టడంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడానికి చేసిన సేవలు కృషి మరువ లేనిదని,జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలూ పొన్నం ప్రభాకర్ గారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుం టూ పుట్టినరోజు వేడుకలు, సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, పేద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే ఆలోచన చేయడం,బీసీ బిల్లు అమలు కు నిరంతర కృషి చేయడం, వారి పనితనానికి నిదర్శనం, రానున్న రోజుల్లో వారు మరిన్ని గొప్ప పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు రాష్ట్రవ్యాప్త గుర్తింపు తీసుకు రావాలని సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి విద్యార్థి నాయకులుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వారు మార్క్ ఫెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యులుగా నేడు మంత్రిగా పనిచేస్తూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు వారు ఎంపీగా కరీంనగర్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలు నేడు ప్రజల ముందు సజీవ సాక్షాలుగా ఉన్నాయి, అటు కార్యకర్తలకు ఇటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు ఆ భగవంతుడు ఆయురారో గ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటు న్నామని అన్నారు.అనంతరం టీమ్ పొన్నం ఆధ్వర్యంలో రామ్‌నగర్ గ్రీన్‌హౌస్‌లో రక్తదానం,హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి లో మరియు మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఫుడ్ ట్రక్ ద్వారా అన్నదానం చేయడం జరిగింది

నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు హాజరైనారు.భగత్ నగర్ హరిహర క్షేత్రం ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో పొన్నం ప్రభాకర్ గారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు జరిపి, మజ్జిగ పంపిణీ చేశారు నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌లి ఆధ్వర్యంలో కార్ఖానా గడ్డ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు

ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశంలి ఆధ్వర్యంలో రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద మరియు బస్టాండ్ వన్ డిపో వద్ద కేక్ కటింగ్ చేసి ప్రయాణి కులకు,ఆర్టీసీ కార్మికులకు మిఠాయిల పంపిణీ చేసినారు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనే యులు గౌడ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ తదితరులు హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ చేశారు కాంగ్రెస్ నేత రుద్రాక్ష కృష్ణ ఆధ్వర్యంలో గోదాం గడ్డ రఘుపతి రెడ్డి ఆసుపత్రి వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించ గా స్థానిక ప్రజలు సద్వినియో గం చేసుకున్నారు

మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షు లు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యం లోలికరీముల్లాషా దర్గాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిడిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు నేతలు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి పూల చాదర్ సమర్పించినారు. నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మదీనా కాంప్లెక్స్ లేబర్ అడ్డ వద్ద కేక్ కటింగ్ చేసి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసినారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్ అమరవీరుల స్థూపం వద్ద మీల్స్ ఆన్ వీల్స్ వాహనంపై ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి నారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సవరన్ స్ట్రీట్ నెహ్రూ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో భగత్ నగర్ అయ్యప్ప ఆలయంలో హనుమాన్ మాలదారుల కోసం అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎస్ఆర్ఆర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ చక్రధర్,ఐ.ఎన్.టి. యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం ఆధ్వర్యంలో వాకర్సుతో కలిసి కేక్ కట్ చేసి, రాగి జావ పంపిణీ చేయడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నేత బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు జరిపినారు. 6వ డివిజన్ కాంగ్రెస్ నేత మిడిదొడ్డి కపిల్ మాధవ్ ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్‌లో హమాలీలకు మజ్జిగ పంపిణీ చేసినారు.ఎన్ఎస్ యుఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య ఆధ్వర్యం లో కట్టరాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, హనుమాన్ మాలదారులకు భక్తులకు అన్నదాన ప్రసా దాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలలో నాయకులు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా ఉద్యమాలు చేసి,తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ గారు నేడు మంత్రిగా బీసీ బిల్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి కార్యక్ర మాలతో ప్రజా సేవ చేస్తున్నా రని కొనియాడారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, ఎంపీగా కరీంనగర్ అభివృద్ధికి కృషి చేశారని,ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి సిరిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు నాయకులు హాజరై కేక్ కట్ చేయడంతో పాటు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్,ఊట్కూరు నరేందర్ రెడ్డి,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ముత్యం శంకర్ గౌడ్,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆకారపు భాస్కర్ రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి,పర్వత మల్లేశం,ఆకుల ఉదయ్,పొన్నం సత్యనారాయణ గౌడ్,కటకం వెంకటరమణ,మల్యాల సుజిత్ కుమార్,మడుపు మోహన్, మాచర్ల ప్రసాద్, అబ్దుల్ రెహమాన్,సిరాజు హుస్సేన్,హర్ష మల్లేశం,కామ్ రెడ్డి రామ్ రెడ్డి,వంగల విద్యాసాగర్,నాగుల సతీష్ దాసారపు అనురాగ్,పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఆనంద్, మెతుకు కాంతయ్య,కుంభాల రాజు కుమార్,పెంట శేఖర్, అహమ్మద్ అలీ,కూన దామోదర్,సదానంద చారి, సిరిపురం నాగ ప్రసాద్, హసీనా, కొట్టే ప్రభాకర్, కొలగాని అనిల్,ఆమేర్, స్వప్నశ్రీ,మమత,బందెల శ్రీనివాస్,మీసా రమాదేవి, ములుగు ప్రకాష్,బండి శరణ్య గౌడ్,సిరిపురం లావణ్య,సుంకర గణపతి, జ్యోతి రెడ్డి,చంద్రయ్య గౌడ్, నిహాల్,అజయ్ గౌడ్,ఊకంటి రవీందర్ రెడ్డి,తోట అంజయ్య,గడప శ్రీనివాస్ , రాచకొండ ప్రభాకర్,బొమ్మ ఈశ్వర్ గౌడ్,గడ్డం శ్రీరామ్, చిలుక హనుమంత రెడ్డి, గడ్డం శ్రీనివాస్,గంపల శ్రీనివాస్,శారద గంగుల దిలీప్,కవిత,తిరుమల, దివ్య,కోడూరు రవీందర్ గౌడ్, గడప శ్రీనివాస్,సమీ,మేకల నరసయ్య,అజయ్,సురేందర్ రెడ్డి,హాజీ, లాయిక్,రామిడి రాజిరెడ్డి,ఇమ్రాన్,బీరమ్ ఆంజనేయులు,గన్నురాజు రెడ్డి,కామ్రేడ్డి శ్రీధర్ రెడ్డి, మల్లేశం,మంద దిలీప్, బాణాల అరవిందు,జవ్వాజి అనిల్,ప్రశాంత్ రెడ్డి, లావణ్య,రంగనాయక్,తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్,పులి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మా మొర ఆలకించండి మహాప్రభో అంటున్న ప్రయాణికులు

- గుడ్ల ఎర్రన్న స్మారకార్థ "బస్ షెల్టర్"నుండి ఆటోలు,టాటా ఏసీలను తొలగించండి
- ప్రయాణికులకు అడ్డాగా మార్చండి

**కోరుట్ల:మే 08 (తెలంగాణ వాణి)**



ప్రయాణికుల సౌక ర్యార్థం కోరుట్ల పట్టణశీలోని నంది చౌరస్తా వద్ద గుడ్ల ఎర్రన్న స్మారకార్థం నిర్మించిన బస్ షెల్టర్ కనిపించకుండా టాటా ఏసీలు,ఆటోలు,వాహ నాలు దర్శనమిస్తున్నాయి. టాటా ఏసీలు,ఆటోలు వాహనాలు నియంత్రిశీచక పోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ లోపల,బయట వాహనాలు అడ్డంగా నిలిపి వేయడంతో ప్రయాణికుల కూర్చునేందుకు నిలువ నీడ కరవై మండుటెండలోనే జనం నిలబడి నిరసించిపోతు న్నారు.ప్రజల సౌకర్యార్థం లక్షల రూపాయలు పెట్టి నిర్మించిన బస్ షెల్టర్ టాటా ఏసీలు,ఆటోలకు అడ్డాగా మారింది.దీంతో వేసవి కాలం వృద్ధులు,మహిళలు,పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత టాటా ఏసీ,ఆటో యూనియన్ సభ్యులకు ఎన్నిసార్లు చెప్పి నా ఎలాంటి మార్పు రావట్లేద ని స్థానికులు మదనపడుతు న్నారు.వేసవి కాలంలో ప్రయా ణీకుల కష్టాల కదలి నుంచి కాపాడేందుకు ఆయా శాఖల అధికారులు జనం మొర ఆలకించి చర్యలు చేపట్టాలని స్థానికులు రహీం,హబీబ్, లక్ష్మణ్,నారాయణ తదితరు లు కోరుతున్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి గంగుల కుటుంబం

**తిరుమల మే 08 (తెలంగాణ వాణి)**

మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కుటుబ సమేతంగా శుక్రవారం కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏప్రిల్ 26వ తారీకున తన కుమారుడు గంగుల హరి హారన్ సాయి వివాహం జరి గిందనీ కుమారుడు కోడలుతో పాటు కుటుంబ సభ్యులంద రం స్వామి వారి దర్శనం కోసం తిరుమలకు రావడం జరిగిందన్నారు.ఆ స్వామి వారి కృపా కటాక్షాలు తెలంగా ణ ప్రజలందరి పై ఉండాలనీ ఆకాంక్షించారు.






# 'మా ఇంటి బంగారం' విడుదల వాయిదా

హైదరాబాద్, మే 7 : ప్రముఖ నటి సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమా విడుదల వాయిదా పడినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత సమంత పూర్తి స్థాయి శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన ప్రచార దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. దర్శకురాలు నందిని రెడ్డి ఈ చిత్రాన్ని కుటుంబ భావోద్వేగాలు, ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాల మేళవింపుతో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను సమంత తన సొంత నిర్మాణ సంస్థపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సాధారణ గృహిణిలా కనిపించే మహిళ అవసరమైన సమయంలో ధైర్యంగా ఎదురుదాడి చేసే పాత్రలో సమంత కనిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రచార దృశ్యాల్లో చూపించిన పోరాట సన్నివేశాలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. మొదట ఈ చిత్రాన్ని మే 15న విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ 2026 సందడి కొనసాగుతుండటంతో సినిమా ప్రదర్శనలపై ప్రభావం పడే అవకాశం ఉందని నిర్మాతలు అంచనా వేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిత్ర విడుదలను జూన్ 19కు మార్చినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. భావోద్వేగాలు, కుటుంబ కథనం, ఉత్కంఠభరిత సన్నివేశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాతో సమంత మరోసారి తన నటనలో కొత్త కోణాన్ని చూపించబోతున్నారని అభిమానులు భావిస్తున్నారు. విడుదల వాయిదా పడటం కొంత నిరాశ కలిగించినప్పటికీ, సరైన సమయంలో విడుదలైతే సినిమాకు మరింత మంచి ఆదరణ లభించే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆ పాత్రకు నేను సెట్ కాలేదు..

## సాయి పల్లవి ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, మే 7 :** సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో నటిస్తూ కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. అయితే తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్‌లో రూపొందుతున్న 'రామాయణం' చిత్రంలో సీత పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో కనిపించనుండగా, ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే సమయంలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా తెరకెక్కిన 'ఏక్ దిన్' సినిమాలో కూడా ఆమె నటించారు. ఇటీవల విడుదలైన 'ఏక్ దిన్' సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన అందుకుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సాయి పల్లవి సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. "ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం కథే. భావోద్వేగాలతో కూడిన, మనసుకు హాయిగా అనిపించే పాత్ర చేయాలనిపించింది. షూటింగ్ సమయంలో కూడా మానసిక ఒత్తిడి లేకుండా ఉండే కథ కావాలనుకున్నాను. కథ విన్నప్పుడు హాలీవుడ్ చిత్రం 'బిఫోర్ సన్‌రైజ్' గుర్తుకు వచ్చింది. అందుకే వెంటనే అంగీకరించాను" అని తెలిపారు. అయితే సినిమా ప్రీమియర్ చూసిన తర్వాత తనకు భిన్నమైన భావన కలిగిందని సాయి పల్లవి చెప్పారు. "సినిమా చూసాక ఈ పాత్రకు నేను పూర్తిగా సరిపోలేదేమో అనిపించింది. ఇదే విషయాన్ని అమీర్ ఖాన్ గారితో కూడా చెప్పాను. నా బదులు మరింత చలాకీగా, ఉత్సాహంగా ఉండే కొత్త అమ్మాయిని ఎంపిక చేసి ఉంటే బాగుండేదేమో అనిపించింది" అని వెల్లడించారు. సాయి పల్లవి చేసిన ఈ నిజాయితీ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తన నటనపై స్వయంగా విశ్లేషించుకోవడం, పాత్రకు తాను ఎంతవరకు న్యాయం చేశానో బహిరంగంగా చెప్పడం ఆమె వ్యక్తిత్వాన్ని చూపిస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



# అగధ టీజర్ విడుదల



కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# శ్రియ అందాల మెరుపులు

హైదరాబాద్, మే 7: సీనియర్ హీరోయిన్ శ్రియ శరణ్ భారతీయ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాలకుపైగా సినీ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అందం, అభినయం, గ్లామర్‌తో పాటు విభిన్న పాత్రలను పోషిస్తూ తన ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. శ్రియ సినీ ప్రయాణం బాలీవుడ్ చిత్రం 'తుఝే మేరీ కసమ్'తో ప్రారంభమైంది. అనంతరం విక్రమ్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇష్టం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. మొదటి సినిమాతోనే తన అందం, నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న శ్రియ.. ఆ తర్వాత వరుస అవకాశాలను అందుకున్నారు. తెలుగులో మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణ, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ, మలయాళ భాషల్లోనూ అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లోనూ శ్రియ అదే జోష్‌తో కొనసాగుతున్నారు. స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషించడంతో పాటు మహిళా ప్రాధాన్య కథల్లో నటిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. పాత్రల ఎంపికలో వైవిధ్యాన్ని చూపిస్తూ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే ఆమె చేతిలో పలు ఆసక్తికర ప్రాజెక్టులు ఉన్నాయి. తమిళంలో 'నరగసూరన్', 'సందక్కారి', తెలుగులో 'ఆట నాదే వేట నాదే', అలాగే బాలీవుడ్‌లో అజయ్ దేవగన్‌తో కలిసి 'దృశ్యం 3' చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.వయసుతో సంబంధం లేకుండా గ్లామర్, ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ శ్రియ ఇప్పటికీ యువ హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండగా, తరచూ తన స్టైలిష్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

# నయన్ లైఫ్‌స్టైల్ ఖర్చుపై విఘ్నేష్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 7 :** దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్ స్టార్'గా గుర్తింపు పొందిన నయనతార విలాసవంతమైన జీవనశైలి గురించి ఎప్పుడూ చర్చలు జరుగుతూనే ఉంటాయి. తాజాగా ఆమె భర్త, దర్శకుడు విఘ్నేష్ శివన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నయనతార సౌకర్యవంతమైన జీవితం గడపాలంటే రోజుకు ఎంత ఖర్చవుతుందనే అంశంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నయనతార ప్రస్తుతం దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ అగ్ర నటిగా కొనసాగుతున్నారు. 'జవాన్' సినిమాతో వెయ్యి కోట్ల క్లబ్‌లో చోటు సంపాదించిన ఆమెకు దేశవ్యాప్తంగా భారీ అభిమాన వర్గం ఉంది. సినిమాలతో పాటు నిర్మాణ సంస్థలు, చర్మ సంరక్షణ ఉత్పత్తులు, ఇతర వ్యాపారాల ద్వారా కూడా భారీ ఆదాయం పొందుతున్నారు. చెన్నై, ముంబై, హైదరాబాద్, కేరళ వంటి ప్రాంతాల్లో నయనతారకు విలాసవంతమైన గృహాలు ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ప్రైవేట్ జెట్ సహా పలు ఖరీదైన ఆస్తులు కూడా ఆమె సొంతమని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో విఘ్నేష్ శివన్ మాట్లాడుతూ.. "రూ.350 కోట్లను ఫిక్స్డ్ డిపాజిట్‌గా పెట్టగలిగితే మా కుటుంబం ఎంతో సంతోషంగా జీవించగలదు" అని అన్నారు. ఆ మొత్తం ద్వారా సంవత్సరానికి సుమారు రూ.21 నుంచి రూ.24 కోట్ల వరకు వడ్డీ వస్తుందని, దాన్ని నెలవారీగా లెక్కిస్తే దాదాపు రూ.2 కోట్ల వరకు వస్తుందని తెలిపారు. రోజుకు సుమారు రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు ఆదాయం ఉంటే కుటుంబ అవసరాలు సౌకర్యంగా నెరవేరుతాయని పేర్కొన్నారు. ఇప్పుడంతా తాను సంపాదన పెంపుపైనే దృష్టి పెట్టినట్లు విఘ్నేష్ వెల్లడించారు. ఖాళీ సమయం దొరికినప్పుడల్లా వ్యాపారవేత్తలతో మాట్లాడి వ్యాపార సలహాలు తీసుకుంటానని చెప్పారు. అయితే రూ.350 కోట్ల లక్ష్యానికి ఎంత దగ్గరలో ఉన్నారనే ప్రశ్నకు మాత్రం చిరునవ్వుతో సమాధానం దాటవేశారు. సోషల్ మీడియాలో మాత్రం నయనతార జీవనశైలిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యక్తిగత మేకప్ సిబ్బంది, స్టైలిస్టులు, భద్రతా సిబ్బంది, ఫోటోషూట్లు, ప్రయాణాలు, విలాసవంతమైన నిర్వహణ ఖర్చులు కలిపితే రోజువారీ ఖర్చులు భారీగానే ఉంటాయని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. అయితే డబ్బు కంటే వ్యక్తిగత గోప్యత, సౌకర్యాలకు నయనతార ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. విఘ్నేష్ వ్యాఖ్యలపై నయనతార మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar
MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com